క్లుప్తంగా

బాధిత కుటుంబానికి భరోసా


బాబూరావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్

గోపాలపట్నం: జీవీఎంసీ 91వ వార్డు లక్ష్మీనగర్‌కు చెందిన తీడ బాబూరావు కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ శుక్రవారం పరామర్శించారు. పింఛన్ తీసుకోవడానికి గురువారం కాకినాడ నుంచి విశాఖ వచ్చిన బాబూరావు వడదెబ్బకు మృతి చెందిన విషయం విధితమే. ఈ సందర్భంగా ఆయన ఇంటికి వెళ్లి మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్లు ఇచ్చేవారని చంద్రబాబు నాయుడు వల్ల ఆ పరిస్థితి లేకుండా చేశారని విమర్శించారు. చాలా మంది వృద్ధులు ఎండ దెబ్బకు రాలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబాల ఉసురు చంద్రబాబుకు తగులుతుందన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ కో ఆప్షన్‌సభ్యుడు బెహరా భాస్కరరావు, వార్డు అధ్యక్షుడు గుణిశెట్టి శ్రీనివాసరావు, అప్పలస్వామి నాయుడు, 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ పాల్గొన్నారు.

కార్యకర్తకు పరామర్శ


రామకృష్ణ యోగక్షేమాలు తెలుసుకుంటున్న రమాకుమారి

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు అజంతా కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ కార్యకర్త బోని రామకృష్ణ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్‌కుమార్ సోదరి, యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి బాధితుడు ఇంటికి శుక్రవారం వెళ్లారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు. పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

90వ వార్డులో విస్తృత ప్రచారం


కాలనీల్లో ప్రచారం నిర్వహిస్తున్న నమ్మి శ్రీను

విశాఖ విద్య: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఆడారి ఆనంద్ కుమార్, బొత్స ఝాన్సీ విజయాన్ని కోరుతూ జీవీఎంసీ 90వ వార్డు నాయకుడు నమ్మి శ్రీను ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత ప్రచారం చేశారు. వార్డు పరిధిలోని కాలనీల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలన్నారు. పశ్చిమ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే ఆడారి ఆనంద్ కుమార్ గెలవాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించారు.

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేక సేవ

దాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనక మహాలక్ష్మికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయ దాతలు పాల్గొన్నారు. ప్రత్యేక పూజ ప్రతి శుక్రవారం నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో పి. శ్రీనివాసులరెడ్డి తెలిపారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.500 చెల్లించిన యెడల పూజకు దంపతులు లేదా ఇద్దరిని అనుమతించనున్నట్టు చెప్పారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు 0891-2566514, 2711725 నంబర్లలో సంప్రదించవచ్చు. కార్యక్రమంలో ఏఈవో కె. తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే కనకమహాలక్ష్మి దేవాలయంలో శనివారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సహస్ర తులసిపూజ నిర్వహించనున్నారు.

సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాలకు మేలు

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్
- ఆటో డ్రైవర్ల యూనియన్లతో ఆత్మీయ సమావేశం


ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆటో డ్రైవర్లు


సమావేశంలో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్

గోపాలపట్నం: సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ 89, 90, 91, 92 వార్డుల పరిధిలో ఉన్న ఆటో డ్రైవర్ల యూనియన్లతో గోపాలపట్నం కుమారి కల్యాణ మండపంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాల ద్వారా అందరికీ మేలు చేసి, మంచి జరిగితేనే ఓటు వేయండి అని అడగగలిగే సత్తా ఉన్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వాహన మిత్ర ద్వారా ఆటోడ్రైవర్లకు అండగా నిలిచారన్నారు.

సేవ చేసేందుకే వచ్చా..

ఓటమి భయంతోనే లోకల్..నాన్ లోకల్ అనే వాదాన్ని తెరపైకి తెస్తున్నారని, కానీ సేవ చేసేందుకు ఆ భేదాలేవీ ఉండవని ఆనంద్‌కుమార్ అన్నారు. తాను సేవ చేయడానికే వచ్చానని, అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఒకరికి మేలు జరుగుతుంటే ఓర్వలేని మనస్తత్వంతో ఉన్నారని.. ఈ బుద్ధి చంద్రబాబు నుంచి స్థానిక నాయకుల వరకు ఉందని విమర్శించారు. ఈ నియోజకవర్గంలో మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఏం సాధించారో చెప్పగలరా? అని ప్రశ్నించారు. కరోనా సమయంలో కనీసం ప్రజలు ఎలా ఉన్నారో చూడలేదని, ఇంటికి వచ్చి తమ బాధలు చెప్పుకుందామన్నా గేట్లకు తాళాలు వేసుకుని పడుకున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇలాంటి వ్యక్తి లోకల్ అయినా ఏం ప్రయోజనమని ప్రశ్నించారు. తాను ఈ ప్రాంతానికి వచ్చి సుమారు ఏడాదిన్నర అయిందని, ఈ కాలంలో తాను చేసిన అభివృద్ధిని ప్రజలంతా చూస్తున్నారన్నారు. జీవీఎంసీ కో–ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకురాలు పేడాడ రమణి కుమారి, వార్డు అధ్యక్షుడు గుణిశెట్టి శ్రీనివాసరావు, అప్పలస్వామి నాయుడు, అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ, నమ్మి వెంకటకృష్ణ మూర్తి యాదవ్, 60వ వార్డు కార్పొరేటర్ పి.వి. సురేష్, పీఏసీఎస్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు, డీకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దొడ్డి కిరణ్, మాజీ కార్పొరేటర్ కోరుబిల్లి సురేష్, మళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్ అండగా ఉంటారు


ఉప్పర కాలనీలో ఓటు అభ్యర్థిస్తున్న రమాకుమారి


అజంతా కాలనీలో...

- మీ సమస్యల పరిష్కారానికి మాది హామీ
- యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి

మల్కాపురం: 'మీకు ఏ కష్టం వచ్చినా ఆడారి ఆనంద్‌కుమార్ అండగా ఉంటారు. కష్టాల్లో అంటే తోడుగా నిలిచే కుటుంబం నుంచి వచ్చాం. తన సొంత నిధులతో పింఛన్లు, ఆర్థిక సాయాలు, ఆరోగ్య సంరక్షణ బాధ్యత తీసుకుంటున్న మనసును వ్యక్తి. అలాంటి మంచి వ్యక్తిని మీరు గెలిపించుకుంటే జగనన్న సహకారంతో నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తారు' అని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. జీవీఎంసీ 58వ వార్డు పరిధి ఉప్పర కాలనీ, అజంతాకాలనీ ప్రాంతాల్లో పార్టీ వార్డు అధ్యక్షుడు దాట్ల శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో ఆమె శుక్రవారం ప్రచారం చేశారు.

తొలుత ఉప్పర కాలనీలో ప్రచారం ప్రారంభించిన రమాకుమారి ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు, వాటి వల్ల పొందిన లబ్ధి గురించి వివరించారు.

ఎమ్మెల్యే మీ ప్రాంతానికి వచ్చారా?

గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి ఏనాడైనా మీ కష్టాలను తెలుసుకునేందుకు మీ ప్రాంతానికి వచ్చారా అని ప్రశ్నించారు. కానీ, వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త పగ్గాలను రెండేళ్ల క్రితం చేపట్టిన ఆనందర్‌కుమార్ ఒక్క 58వ వార్డులోనే సుమారు రూ.20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఆపదలో ఉన్నవారిని సొంత నిధులతో ఆదుకుంటున్న వ్యక్తి అని చెప్పారు. అటువంటి మంచి వ్యక్తిని గెలిపించుకుంటే మీ సమస్యలు పరిష్కరిస్తారన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి ఆనంద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

- 61వ వార్డు మల్కాపురం వద్ద కార్పొరేటర్ కొణతాల సుధ ఇంటింటి ప్రచారం చేశారు. క్లస్టర్–1 అధ్యక్షుడు బద్రీనాథ్, పిలకల రామ్మోహన్ రెడ్డి (రాము), నూకరెడ్డి, పిలక వరలక్ష్మి, మంగ, బూస అప్పలరెడ్డి తదితరులు పాల్గొని పేద ప్రజల సంక్షేమానికి జగన్ చేపట్టిన మేలును వివరించారు.

బాబు వ్యాఖ్యలపై ఆర్యవైశ్యుల మండిపాటు

తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్


గోపాలపట్నం బంక్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్యవైశ్యులు గుణిశెట్టి శ్రీనివాసరావు తదితరులు

గోపాలపట్నం: ఆర్యవైశ్యులపై రావులపాలెంలో చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం గోపాలపట్నం బంక్ జంక్షన్ వద్ద ఆర్యవైశ్యులు ఆందోళన నిర్వహించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కిరాణా షాపుల్లో గంజాయి అమ్ముతున్నారని అనడం చాలా దారుణమన్నారు. నిజాయితీగా వ్యాపారాలు చేస్తున్న తమపై రాజకీయ లబ్ధి కోసం అబాంఢాలు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఒక్క ఆయన సామాజిక వర్గమే నిజాయితీ పరులనే దుర్మార్గపు ఆలోచనతో చంద్రబాబు ఉన్నారని మండిపడ్డారు.ఆర్యవైశ్యులను ఏనాడూ ఆదరించని చంద్రబాబుకు తమ గురించి మాట్లాడే హక్కులేదని అన్నారు. ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఆయన దుర్మార్గపు ఎత్తుగడని చిత్తు చేసి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల్లో చిత్తుగా ఓడించి తీరుతామన్నారు. కార్యక్రమంలో పశ్చిమ వాణిజ్య విభాగం క్లస్టర్ అధ్యక్షుడు ఉండ్రాళ్ల ప్రకాశరావు, బండారు శ్రీనివాసరావు, గుణేశ్వరరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబీకుల చెంతకు వృద్ధుడు


వృద్ధుడిని కుటుంబీకులకు అప్పగిస్తున్న మమత

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెంలోని జీవీఎంసీ షెల్టర్‌లో ఆశ్రయం పొందుతున్న వృద్ధుడిని శుక్రవారం కుటుంబీకుల చెంతకు చేర్చారు. కొంతకాలం కిందట కేజీహెచ్‌లో చికిత్స కోసం చేరిన వృద్ధుడిని తీసుకెళ్లేందుకు ఎవరూ రాకపోవడంతో షెల్టర్ మేనేజర్ ఎల్లేటి మమత అతనికి బుచ్చిరాజుపాలెంలోని జీవీఎంసీ షెల్టర్‌లో ఆశ్రయం కల్పించారు. అతని వివరాలు ఆరా తీయగా అనకాపల్లి దగ్గర సంతపాలేనికి చెందిన గంగిరెడ్డి సూర్యనారాయణగా గుర్తించారు. కుటుంబ సభ్యులకు అతని సమాచారం తెలియజేశారు. తప్పిపోయిన తన తండ్రిని క్షేమంగా తమ చెంతకు చేర్చిన షెల్టర్ మేనేజర్ మమతకు అతని కుమారుడు లక్ష్మణరావు కృతజ్ఞతలు తెలిపారు.

యువకుడిపై దాడిచేసిన ఆరుగురు అరెస్ట్

అంబేడ్కర్ నగర్‌లో పర్యటించిన ఏసీపీ నరసింహమూర్తి


అంబేడ్కర్‌నగర్‌లో శాంతి భద్రతలను సమీక్షిస్తున్న ఏసీపీ నరసింహమూర్తి

గోపాలపట్నం: ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ పరిధి ఆర్ అండ్ బీ జంక్షన్ సమీపంలోని అంబేడ్కర్ కాలనీలో గురువారం రాత్రి ఓ యువకుడిపై దాడి చేసిన ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాలు.. అంబేడ్కర్ కాలనీలో నివాసముంటున్న ఉదయ్ కుమార్, రాజ్ కుమార్, జగదీష్‌లు పాత కక్షల నేపథ్యంలో మరో ముగ్గురితో కలిసి అభిషేక్‌పై దాడి సిద్ధమయ్యారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న తేజ (చెవిటి, మూగ వ్యక్తి) అడ్డుకునేందుకు యత్నించాడు. ఈ క్రమంలో ఒకరు తేజను కత్తితో పొడిచాడు. గాయపడిన తేజను పోలీస్ స్టేషన్ తీసుకు వచ్చిన స్థానికులు జరిగిన విషయాన్ని పోలీసులకు వివరించారు. వెంటనే స్పందించిన పోలీసులు రాత్రి సమయంలో ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేశారు. కేజీహెచ్‌లో వైద్య నిమిత్తం చేర్పించారు. తేజ పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు చెబుతున్నారు. ఏసీపీ డాక్టర్ అన్నెపు నరసింహ మూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలు కాపలా కాస్తున్నాయి. ఈ దాడిలో పాల్గొన్న ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో వైపు కాలనీలో ఎలాంటి ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసులు గస్తీ కాస్తున్నారు. ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి శుక్రవారం అంబేడ్కర్ కాలనీలో పర్యటించారు. అంతా సంయమనం పాటించాలని సూచించారు.

హామీలన్నీ నెరవేర్చిన నాయకుడు జగనన్న


ఇందిరానగర్‌లో ప్రచారం చేస్తున్న బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: ఎన్నికల మేనిఫెస్టోను పవిత్రగ్రంథంగా భావించి, హామీలను 99శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని జీవీఎంసీ కో–ఆప్షన్ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు అన్నారు. జీవీఎంసీ 92వ వార్డు ఇందిరానగర్‌లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేసి, పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్న నాయకుడు మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాల కొనసాగింపునకు వైఎస్సార్‌సీపీనే మళ్లీ గెలిపించుకోవాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కుమార్‌ను, ఎంపీగా బొత్స ఝాన్సీరాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. స్థానికుల సమస్యలపై ఆరా తీసిన ఆయన, రెండు నెలల తర్వాత మళ్లీ మన ప్రభుత్వమే వస్తుందని, సమస్యలన్నీ పరిష్కారమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జి గేదెల మురళీకృష్ణ, కె.రామకృష్ణ, ఎం.రాజశేఖర్, కె.సత్తిబాబు, నాగరాజు, వి.గోవిందరావు, కోటేశ్వరరావు, విజయ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతోనే 'ఉక్కు' పరిరక్షణ


1449వ రోజు దీక్ష శిబిరంలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: ఎందరో మహనీయుల త్యాగఫలంగా ఏర్పాటైన విశాఖ ఉక్కు పరిశ్రమను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ పరం కానివ్వబోమని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. ఐక్యంగా ఉద్యమించి స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకుంటామన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో 1449వ రోజు, శుక్రవారం.. సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా ఉక్కు పోరాటంలో పాల్గొని పరిశ్రమను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ నూతన డైరెక్టర్‌కు అభినందనలు


డైరెక్టర్ గణేష్‌కు బొకే అందజేస్తున్న నాయకులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (ఫైనాన్స్) సిహెచ్.ఎస్.ఆర్.వి. గోపాలకృష్ణ గణేష్‌ను స్టీల్ ఐఎన్‌టీయూసీ నాయకులు అభినందించారు. నూతన డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నాయకులు శుక్రవారం ఆయనను ఉక్కు పరిపాలన భవనంలో కలిసి శాలువా కప్పి, బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు కార్మికుల పెండింగ్ సమస్యలు వేతన సవరణ, సకాలంలో జీతాల చెల్లింపు తదితర సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, కారు రమణ, మంత్రి గోపి, ప్రభాకరరెడ్డి, ఎస్.ఎ. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు జగ్జీవన్‌రామ్


జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆనంద్‌కుమార్


రవాణా శాఖ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీటీసీ రాజారత్నం, అధికారులు


జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శ్రీధర్

వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి

గోపాలపట్నం: తన దార్శనికతతో బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి ఎనలేని సేవలు అందించారని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ 92వవార్డు లక్ష్మీనగర్‌లో, బాజీ జంక్షన్ తొలపోలమాంబ వీధిలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అక్కడే ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ ఆదర్శనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, కాలనీ వాసులు శంకరరావు, హరినాథ్, కడితి రాజు, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

- మాధవధారలోని రవాణా శాఖ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఉపరవాణా కమిషనర్ రాజారత్నం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతమైన పదవుల్లో పని చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన జీవిత విశేషాలతో కూడిన లఘుచిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆర్టీవో ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు, మోటార్ వాహన తనిఖీ అధికారులు ఏఎస్‌గణేష్ రెడ్డి, సుధీర్, కె. శ్రీనివాస్, రాజారావు, ఎంఎస్ ప్రకాశరావు, ఏవోలు రఘుబాబు, కృష్ణమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

మల్కాపురం: దేశానికి మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు ప్రశంసనీయమని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు విమల అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం ప్రకాష్‌నగర్‌లోని సీపీఐ కార్యాలయంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం దేశానికి ఆయన చేసిన సేవలను కీర్తించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు సత్యాంజనేయ,గుండా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దళిత బాంధవుడు జగ్జీవన్‌రామ్

సింధియా: దళిత బాంధవుడు స్వర్గీయ బాబూ జగ్జవన్‌రామ్ అని జీవీఎంసీ 40, 62 వార్డుల కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు, బల్ల లక్ష్మణరావు అన్నారు. కాకరలోవ గ్రామంలో అరుంధతి సేవా సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాల్ వద్ద సంఘ అధ్యక్షుడు కొట్నాన రవి, సెక్రటరీ పునుకు రమణ ఆధ్వర్యంలో జగ్జవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కార్పొరేటర్లు నాగేశ్వరరావు, లక్ష్మణరావుతో పాటు 63వ వార్డు అధ్యక్షులు సోమాదుల సురేష్‌లు జగ్జవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఎలగాడ రాజు, అరుంధతి సేవా సంఘం ప్రెసిడెంట్ అనపర్తి ఎల్లయ్య, సెక్రటరీ కిన్నాడ వాసదేవ, ట్రెజరర్ గుమ్మడి వెంకటరమణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

విశాఖ విద్య: జీవీఎంసీ 52వ వార్డులోని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు.


జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కార్పొరేటర్లు లక్ష్మణరావు, నాగేశ్వరరావు


జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న విమల, నాయకులు

నేటితో ముగియనున్న దేవస్థానం ట్రస్ట్ బోర్డు గడువు



సింహాచలం: శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుల రెండేళ్ల పదవీ కాలం శనివారంతో ముగియనుంది. 2022 ఏప్రిల్ 7న ప్రస్తుత ట్రస్ట్ బోర్డు ఏర్పాటైంది. దేవస్థానం అనువంశిక ధర్మకర్త అశోక్‌గజపతిరాజు చైర్మన్‌గా, మరో 14 మంది సభ్యులతో కూడిన ట్రస్ట్‌బోర్డుని ఏర్పాటు చేస్తూ 2022 ఏప్రిల్ 6న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మరో నలుగురిని ప్రత్యేక ఆహ్వానితులను కూడా నియమించింది. ఇదిలా ఉండగా.. 2005 నుంచి దాదాపు పదిహేనేళ్ల పాటు సింహాచలం దేవస్థానానికి ట్రస్ట్ బోర్డు నియామకం జరగలేదు. 2019లో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2020 ఫిబ్రవరి 20న దేవస్థానంలో మళ్లీ ట్రస్ట్ బోర్డుని ఏర్పాటు చేశారు. తరువాత 2022 ఏప్రిల్ 6న రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ కొత్త ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఈ బోర్డు పదవీ కాలం ముగియనుంది. కాగా వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఏర్పాటు చేసిన రెండు ట్రస్ట్ బోర్డు సభ్యుల నియామకాల్లో 50 శాతం మహిళలకు కేటాయించారు.

రూ.7 లక్షల నగదు స్వాధీనం

ఎంవీపీ కాలనీ: ఎన్నికల తనిఖీల్లో భాగంగా ఎంవీపీ పోలీసులు రూ.7 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం ఉదయం ఎంవీపీ కాలనీ ఉషోదయ కూడలి వద్ద ఎస్ఐ ఎస్.శ్రీనివాస్, తదితర సిబ్బంది గస్తీ కాస్తున్నారు. ఆ సమయంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మజ్జి రమణ అనే వ్యక్తి వద్ద రూ.7 లక్షలు నగదు ఉన్నట్టు గుర్తించారు. ఆ నగదుకు సంబంధించిన సరైన డాక్యుమెంట్స్ లేకపోవడంతో గ్రీవెన్స్ సెల్‌కు నగదును అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ వెల్లడించారు.

కల్యాణం.. కమనీయం


తలంబ్రాలు ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: ఏకాదశి పురస్కరించుకుని వరాహ లక్ష్మీనృసింహస్వామికి శుక్రవారం నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టంపజేశారు. విష్వక్సేనపూజ,పుణ్యాహవచనం, కంకణధారణ, సంకల్పం, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం కమనీయంగా నిర్వహించారు. ఉభయదాతలకు కల్యాణ అక్షింతలు, ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.